ఉద్యోగాలకు ఆదిత్య విద్యార్థుల ఎంపిక

ప్రజాశక్తి-గండేపల్లి

కొలువులు సాధించిన విద్యార్థులు

ఆదిత్య విద్యా ప్రాంగణంలో గల ఆదిత్య గ్లోబల్ బిజినెస్ మేనేజ్మెంట్ స్కూల్‌కు చెందిన ఐఎంబిఎ, మరియు ఎంబిఎ విద్యార్థులు ఏషియన్ పెయింట్స్ వారు నిర్వహించిన ప్రాంగణ ఎంపికల్లో పలువురు ఉద్యోగాలు సాధించారని ఆదిత్య విద్యాసంస్థల డైరెక్టర్ డా.ఎన్.సుగుణ రెడ్డి మంగళవారం తెలిపారు. డివిపి.సాయి వీర కుమార్, డి.వంశీ శ్రీధర్, కె.రామచంద్ర వంశీ రెడ్డి, పి. వెంకటాచలం, కెవిఎస్.కుమార్, ఎంవివి.చైతన్య,మరియు టి. నవీన్ లు రూ.7.8 లక్షల వార్షిక వేతనంతో కొలువులు సాధించారన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ డా.సంజయ్ కుమార్, వైస్ ప్రిన్సిపల్ విజయ భార్గవి తదితరులు పాల్గొన్నారు.

రబీ గట్టెక్కేనా..?

- ప్రణాళికను సిద్ధం చేసిన వ్యవసాయ శాఖ
- సాగునీరు అందుతుందో లేదోనని రైతుల్లో ఆందోళన
- కష్టాల నడుమ సాగిన ఖరీఫ్

సామర్లకోట మండలం వేట్లపాలెం లో రబీ నారుమడిని పరిశీలిస్తున్న వ్యవసాయ శాఖ సిబ్బంది

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి

ఈ ఏడాది వర్షాలు అంతగా కుదరలేదు. లోటు వర్షపాతం నమోదయింది. తీవ్ర వర్షాభావం వలన రైతుల పంటలను నష్టపోయిన పరిస్థితులు నెలకొన్నాయి. ప్రధానంగా మెట్ట ఏరియాలో అయితే భారీ నష్టం జరిగింది. చెరువులు కూడా ఎండిపోయాయి. సాగు నీటి వనరులన్నీ కరువయ్యాయి. దీంతో రైతులు ఖరీఫ్ లో అనేక కష్టనష్టాలు ఎదుర్కొన్నారు. దీంతో వచ్చే రబీపై మరోసారి ఆశలు పెట్టుకున్నారు. మళ్ళీ సాగుకు సన్నద్ధం అయేందుకు సిద్ధ పడుతున్నారు. అందుకు తగ్గట్టుగా వ్యవసాయ శాఖ రబీ ప్రణాళికలు సిద్ధం చేసింది.అయితే వర్షాలు లేకపోవడం, సాగునీటి వనరులు సక్రమంగా లేకపోవడంతో రబీ ఏ విధంగా గట్టెక్కుతుందనే అనుమానాలు రైతుల నుంచి వ్యక్తమవుతున్నాయి. జలాశయాల్లో సాగునీరు ప్రస్తుతానికి సరిపడా ఉన్నప్పటికీ కాలువలు అస్తవ్యస్తంగా మారాయి. దాంతో పూర్తిస్థాయిలో ఆయకట్టకు నీరు అందే పరిస్థితి లేదు. ఈ నేపథ్యంలో కాలువల్లో పూడికను తొలగించి మరమ్మత్తులు చేసి శివారు ఆయికట్టుకు సైతం నీరు అందించే ఏర్పాట్లు చేస్తేనే రబీ గట్టెక్కే అవకాశం ఉంది.లేకపోతే ఖరీఫ్ కష్టాలు పునరావతమయ్యి నష్టాలు తప్పవని రైతులు ఆందోళన చెందుతున్నారు.

జిల్లాలో ఖరీఫ్ కోతలు ముమ్మరంగా జరుగుతున్నాయి.పలు చోట్ల యంత్రాల సహాయంతో పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. ధాన్యం కొనేందుకు జిల్లా వ్యాప్తంగా ఇప్పటికే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారు. వ్యవసాయశాఖ రబీకి ప్రణాళికలో బాగంగా జిల్లాలో సాగు లక్ష్యాన్ని నిర్దేశించడంతోపాటు ఏయే పంటలు ఎంత విస్తీర్ణంలో సాగవుతాయి. వాటికి రాయితీపై ఎన్ని విత్తనాలు అందించాలి,ఎరువులు ఎంత అవసరం ఇలా అన్నివిధాలుగా ప్రణాళిక సిద్ధం చేయడంతోపాటు ఆ దిశగా కార్యాచరణ ప్రారంభించారు.

విత్తనాలు, ఎరువులు సిద్ధం చేస్తున్నాం

రబీకి సంబంధించిన ప్రణాళికను ఇప్పటికే సిద్ధం చేసాం. ఆయా ప్రాంతాల్లో సాగుచేసే పంటలను బట్టి విత్తనాలను అందిస్తాం. అవసరమైన ఎరువులు సిద్ధం చేస్తున్నాం. ఎరువుల కొరత లేకుండా ఎప్పటికప్పుడు స్టాక్ సిద్ధంగా ఉండేలా అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నాం. మండలాల వారీగా వ్యవసాయ అధికారులకు అవగాహన కల్పించి సన్నద్ధం చేస్తున్నాం. రైతులు ఎలాంటి సమస్యలు, అవసరం ఉన్నా రైతుభరోసా కేంద్రాల్లో సంప్రదిస్తే వెంటనే పరిష్కరిస్తాం.

-ఎన్.విజయ్ కుమార్, వ్యవసాయశాఖ జాయింట్ డైరెక్టర్

1.91 లక్షల ఎకరాలకు సాగునీరు

సమర్ధ నీటి యాజమాన్య ప్రణాళికతో కాకినాడ జిల్లా పరిధిలోని వివిధ సాగునీటి వ్యవస్థల క్రింద ఉన్న 1.91 లక్షల ఎకరాల పూర్తి ఆయకట్టుకు రబీ పంటల సాగుకు నీరు అందిస్తామని ప్రభుత్వం ప్రకటించింది. ఇటీవల జరిగిన జిల్లా సాగునీటి సలహా మండలి, జిల్లా వ్యవసాయ సలహా మండలి సమావేశాల్లో రాష్ట్ర మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాల కృష్ణ దీనిపై స్పష్టత ఇచ్చారు. జిల్లాలో తూర్పు డెల్టా పరిధిలోని 1.5 లక్షల ఎకరాలు, పిఠాపురం బ్రాంచి కెనాల్ పరిధిలోని 32,500 ఎకరాలు పూర్తి ఆకట్టు మేరకు సాగునీటి సరఫరాకు నిర్ణయించారు.

పిబిసి పరిధిలో 22,260 ఎకరాలు, మెట్టలో 10,240 ఎకరాలు, శివారు ఆయకట్టులో అపరాలు సాగుకు ప్రతిపాదించారు. ఏలేరు రిజర్వాయర్ లో ప్రస్తుతం 11.31 టియంసిల నీటి నిల్వ ఉండగా, ఇందులో 4.50 టియంసిలు విశాఖ నగర తాగునీటికి, స్టీల్ ప్లాంట్ అవసరాల కోసం, మరో 4.5 టియంసిలు డెడ్ స్టోరేజి నిమిత్తం కేటాయించగా మరో 2.31 టియంసిలు ఏలేరు వ్యవస్థలోని 53 వేల ఎకరాలలో రబీ పంటలకు అందుబాటులో ఉంటాయని ఇరిగేషన్ అధికారులు తెలిపారు.

రాయితీపై విత్తనాలు

రబీలో ఆయా ప్రాంతాల్లో సాగు చేసే పంటలను బట్టి అవసరమైన విత్తనాలను ప్రభుత్వం రాయితీపై ఇచ్చే విధంగా చర్యలు చేపట్టింది. ఆయా మండలాలకు పంపిణీ చేసేలా ఏర్పాట్లు చేస్తున్నారు. వరి సాగుచేసే వారికి ఎంటియూ-1121, 1156, 1153, 3626, అపరాల్లో మినుములు సాగు చేసే వారికి ఎల్ బిజీ-904, 884, పియూ 31, టిబిజి 129, 104, జిబిజి 1, పెసలు ఎల్ జిజి 460, 630, 607, 574 సబ్సిడీ విత్తనాలు సిద్ధం చేస్తున్నారు.అలాగే యూరియా, నత్రజని, ఎంవోపీ, డిఏపీ,కాంప్లెక్స్ తదితర ఎరువులతో కలిపి 66753 మెట్రిక్ టన్నులు సిద్ధం చేస్తున్నారు.

రబీలో నిర్దేశించుకున్న వరి సాగు లక్ష్యం:	1,77,030 ఎకరాలు
గోదావరి డెల్టా క్రింద :	1,24,798
ఏలేరు కాలువ క్రింద :	44250
ఏలేరు కాలువ క్రింద అపరాలు :	5427 ఎకరాలు

విత్తనాల వివరాలు

పంట	రాయితీపై ఇచ్చే మొత్తం విత్తనాలు(క్వింటాళ్లలో)
వరి:	1085
అపరాలు	760
వరికి అవసరమైన విత్తనాలు :	24,386
రైతుల వద్ద అందుబాటులో ఉన్నవి :	18193
ప్రైవేటు డీలర్ల వద్ద :	4693
ఏపీ సీడ్స్ కంపెనీ వద్ద :	1500
కావాల్సిన ఎరువులు :	66753 మెట్రిక్ టన్నులు
పంపిణీ చేసిన ఎరువులు :	7390 టన్నులు
అందుబాటులో ఉన్న ఎరువులు :	20942 టన్నులు
ఆర్‌బికెల వద్ద అందుబాటులో ఉన్నవి	2631 టన్నులు

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

ప్రజాశక్తి-గండేపల్లి

అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న జగ్గంపేట ఎంఎల్ఎ చంటిబాబు

ప్రజాసంక్షేమమే వైసిపి ప్రభుత్వ ధ్యేయమని జగ్గంపేట ఎంఎల్ఎ జ్యోతుల చంటిబాబు అన్నారు. ఆంధ్రప్రదేశ్ కు జగనే ఎందుకు కావాలి కార్యక్రమం మురారి సచివాలయం నందు వైఎసిపి యువ నాయకులు ఉప సర్పంచ్ జాస్తి వసంత్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. కార్యక్రమానికి జగ్గంపేట ఎంఎల్ఎ జ్యోతుల చంటిబాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన సిఎం జగన్‌ను మళ్లీ ఎందుకు ఎన్నుకోవాలో వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యతతో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని అన్ని శాఖల అధికారులు ప్రత్యేక దష్టి సారించాలన్నారు. అంతేకాకుండా సమస్యలు లేకుండా తీర్చిదిద్దాలన్నారు. కార్యక్రమానికి ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి,పార్టీ జెండాను ఎగరవేసారు. ఈ కార్యక్రమం లో ఎంపీపీ చలగళ్ళ దొరబాబు, వైస్ ఎంపీపీ కుంచె రాజా,కందుల చిట్టిబాబు, గ్రామ సర్పంచ్ కుక్కల ఆనందబాబు,ఎంపీడీవో వెంకటరామన్, తహసిల్దార్ సత్యనారాయణ,ఈఓఆర్ డి మూర్తి, కార్యదర్శి పోతుల శిరీష, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్య కర్తలు,అభిమానులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు. **జగ్గంపేట రూరల్** జగన్ పాలనలో సంక్షేమం, అభివృద్ధి చెందుతుందని స్థానిక ఎంఎల్ఎ జ్యోతుల చంటిబాబు అన్నారు. మంగళవారం మండలంలోని జె.కొత్తూరు లో సుమారు రూ.40 లక్షల నిధులతో నిర్మించిన వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్, రైతు భరోసా కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం వై ఎపి నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం జగన్‌ను మరోసారి ముఖ్యమంత్రిని చేయాలని ఆయన అన్నారు. ప్రజలందరికీ నవరత్న పథకాలను సిఎం జగ అమలు చేస్తున్నారన్నారు. తొలుత గ్రామ సచివాలయం వద్ద అభివద్ధి పథకాల బోర్డ్ ను ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ నకిరెడ్డి నాగేశ్వరరావు, జగ్గంపేట ఉప సర్పంచ్ బండారు రాజా, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా సహకార వారోత్సవాలు

ప్రజాశక్తి-గండేపల్లి

గండేపల్లి గ్రామంలో ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో 70వ అఖిల భారత సహకార సంఘం వారోత్సవాలు సంఘం అధ్యక్షులు కెవి.చౌదరి ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా సహకార పతాకాన్ని చౌదరి, డైరెక్టర్ లు ఆవిష్కరించారు. కార్యక్రమంలో సబ్ డివిజనల్ అధికారి జివిఎన్.ప్రసాద్, సిఇఒ పి.కనకరాజు, డిసిసి బ్యాంక్ మేనేజర్ టి.రాధాకష్ణ, సూపర్ వైజర్ బాల సుబ్రమణ్యం, సహకార సంఘం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మహాధర్నా జయప్రదానికి పిలుపు

ప్రజాశక్తి -యు.కొత్తపల్లి

కొత్తపల్లిలో సిఐటియు ఆధ్వర్యంలో 'మహాపడావ్' పోస్టర్ ఆవిష్కరణ

విజయవాడలో నిర్వహించే మహాధర్నాను జయప్రదం చేయాలని ఆశా వర్కర్స్ జిల్లా కార్యదర్శి సిహెచ్.పద్మ అన్నారు కొత్తపల్లి సిఐటియు కార్యాలయంలో మంగళవారం సమావేశం సిఐటియు మండల కార్యదర్శి కె.నాగేశ్వరరావు అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు.పద్మ హాజరై మాట్లాడుతూ. ఈ నెల 27, 28 వ తేదీల్లో విజయవాడలో జరగనున్న 'మహాపడావ్' కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు పాటించవలసిన విధివిధానాలను చర్చించేందుకు ఈ సమావేశం ఏర్పాటు చేశామన్నారు. అనంతరం పోస్టర్ ఆవిష్కరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టెందుకు ప్రజలంతా సమయత్తం కావాలన్నారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు జి.అప్పారెడ్డి, కెవివి.సత్యనారాయణ, బిల్డింగ్ వర్కర్స్ మండల కార్యదర్శి సిహెచ్ఎస్ఎస్.కుమార్, లక్ష్మి, ఆశజ్యోతి, జి. శ్రీను పాల్గొన్నారు **పెద్దాపురం** కార్మిక, కర్షక,ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈనెల 27 , 28 తేదీలలో విజయవాడలో జరిగే మహా ధర్నాను జయప్రదం చేయాలని కోరుతూ మంగళవారం కరపత్రాన్ని ఆవిష్కరించారు.జట్లు వర్కర్స్ యూనియన్(ఏఐటియుసి)ఆధ్వర్యంలో గురువారం జట్లు వర్కర్స్ యూనియన్ కార్యాలయంలో యూనియన్ అధ్యక్షులు గోకేడ బాబురావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఈ కరపత్రాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్, జట్లు వర్కర్స్ యూనియన్ నాయకులు కన్నూరి వెంకన్న,బొడ్డు శ్రీనివాస్,ఎస్ ఏడుకొండలు,శ్రీనివాస్,పల్లి దేవుడు తదితరులు పాల్గొన్నారు.

బకాయిలు చెల్లించాలని డిమాండ్

ప్రజాశక్తి-పెద్దాపురం

ప్రతి నెలా జీతాలు సక్రమంగా ఇవ్వాలని, బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం వైయస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్స్,కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు కాండ్రకోట పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ ఉషా ప్రియదర్శిని కి వినతిపత్రం అందజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ తమకు రెండు నెలలుగా జీతాలు ఇవ్వటం లేదన్నారు. పది నెలల నుండి ఇన్సెంటివ్ లు కూడా ఇవ్వటం లేదన్నారు.రోజువారి విధులకు హాజరు కావడానికి ఖర్చులకు డబ్బులు లేక అవస్థలు పడుతున్నామన్నారు తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఊర్మిళాదేవి, రాజీవ్ జోయల్, స్వర్ణలత, సౌజన్య, శ్రావణి,వెంకటలక్ష్మి,కళ్యాణి, శిరీష తదితరులు పాల్గొన్నారు.

తాపీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు వీరబాబు మృతి

ప్రజాశక్తి - పెద్దాపురం

వీరబాబు(ఫైల్)

ఎపి బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూని యన (సిఐటియు) పెద్దాపురం పట్టణ అధ్యక్షులు గడపా వీరబాబు మంగళవారం మృతి చెందారు. ఈ సందర్భంగా సిపిఎం, సిఐటియు, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు మాట్లా డుతూ కార్మిక పోరాటాల్లో ఆయన పాత్ర మరువలేనిదన్నారు. సిపిఎం మండల కార్య దర్శి నీలపాల సూరిబాబు, సిఐటియు మండల అధ్యక్షులు గడిగట్ల సత్తిబాబు, సిరపరపు శ్రీనివాస్, ప్రైవేట్ ఎలక్ట్రికల్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు చింతల సత్య నారాయణ, కార్పెంటర్ యూనియన్ నాయ కులు రమణ, సిఐటియు నాయకులు అప్పన్న, నెక్కల నరసింహమూర్తి తదితరులు వీరబాబు భౌతికయాన్ని సందర్శించి నివాళులర్పించారు.

అర్హులకు సంక్షేమ పథకాలు

ప్రజాశక్తి-కాజులూరు

అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే వైసిపి ప్రభుత్వ ధ్యేయమని మండల వైసపి అధ్యక్షులు గుబ్బల యేసు రాజు అన్నారు. మంగళవారం కుయ్యేరు లో సర్పంచ్ పిల్లి కృష్ణమూర్తి ఆధ్వర్యంలో వై ఎపి నీడ్స్ జగన్ అనే కార్యక్రమంలో యేసురాజు పాల్గొన్నారు. కార్యక్రమంలో కాజులూరు ఉపసర్పంచ్ దండంగి చిన్నారావు, వైస్ ఎంపిపి రేఖడి విజయ ఫణీంద్ర, మం జేరు గొల్లపాలెం సహకార సంఘ అధ్యక్షులు గండి కిషోర్, సత్తి శ్రీరామారెడ్డి, శీల సర్పంచ్ కోమలి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



తప్పుల దరఖాస్తులను ప్రశ్నిస్తే తప్పుడు కేసులు పెడుతున్నారా..!

ఘనంగా ప్రపంచ మత్స్యకార దినోత్సవ ం

ప్రజాశక్తి-యంత్రాంగం

లబ్ధిదారులకు చెక్కును అందిస్తున్న కలెక్టర్,ఎంపీ, ఎంఎల్ఎ తదితరులు

జిల్లా వ్యాప్తంగా ప్రపంచ మత్స్యకార దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. **కాకినాడ** ఒఎన్‌జిసి పైప్‌లైన్ పనుల కారణంగా జీవనోపాధి కోల్పోయిన డాక్టర్ బిఆర్అంబేద్కర్ కోనసీమ, కాకినాడ జిల్లాల్లోని 23,458 మంది మత్స్యకార కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వ చొరవతో ఒఎన్‌జిసి ద్వారా నాలుగో విడతగా ఒక్కొక్కరికి నెలకు రూ.11,500 చొప్పున 6 నెలలకుగానూ రూ.161.86 కోట్ల ఆర్థిక సాయాన్ని మంగళవారం సిఎం జగన్ తాడేపల్లిలోని ఆయన క్యాంపు కార్యాలయం నుంచి కంప్యూటర్ బటన్ నొక్కి వర్చువల్‌గా విడుదల చేశారు. కార్యక్రమానికి కలెక్టర్ కార్యాలయం నుంచి ఎంపీ వంగాగీత, ఎంఎల్‌సి కర్రి పద్మశ్రీ, జిల్లా కలెక్టర్ డా.కతికా శుక్లా, కాకినాడ సిటీ శాసనసభ్యులు ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి, జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ, ఎంఎల్ఎ, ఎంఎల్‌సి,జిల్లా కలెక్టర్ ఇతర ప్రజాప్రతినిధులు నమూనా చెక్కును లబ్ధిదారులకు అందజేశారు. **తాళ్లరేవు** కోరంగిలో ముమ్మిడివరం ఎంఎల్ఎ పొన్నాడ వెంకట సతీష్ కుమార్ అధ్యక్షతన ప్రపంచ మత్స్యకార దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా విచ్చేసిన రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్, రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణ మాట్లాడారు. ఈ సందర్భంగా మత్స్యకారులకు ఒఎన్‌జిసి నష్టపరిహారం చెక్కును అందజేశారు. కార్యక్రమంలో ఎంఎల్ఎలు కొండేటి చిట్టిబాబు, చంద్రశేఖర్ రెడ్డి, ఎంఎల్‌సిలు పండుల రవీంద్రబాబు, కర్రి పద్మశ్రీ తదితరులు పాల్గొన్నారు. **యు. కొత్తపల్లి** మత్స్యకారుల అభివద్ధికి నిరంతరం కషి చేస్తానని పిఠాపురం మాజీ ఎంఎల్ఎ టిడిపి అధికార ప్రతినిధి ఎస్ వి ఎస్ ఎన్ వర్మ అన్నారు మంగళవారం ప్రపంచ మత్యకారుల దినోత్సవం సందర్భంగా ఉప్పాడ, అమీనాబాద్, కోనపాపేట, మూలపేట, పొన్నాడ మత్స్యకారులందరికీ శు భాకాంక్షలు తెలిపారు. అనంతరం మత్స్యకారుల నాయకులతో ఉప్పాడ హార్బర్ వద్ద సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో మత్స్యకార నాయకులు పాల్గొన్నారు. కాకినాడ జిల్లా తాళ్ళరేవు మండలం కోరంగిలో జరిగిన ప్రపంచ మత్స్యకార దినోత్సవం జనసంద్రంగా మారింది. ఎంఎల్ఎ పొన్నాడ వెంకట సతీష్ కుమార్ అధ్యక్షతన జరిగిన మత్స్యకార దినోత్సవ సభకు డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా నుంచి 7 మండలాలు, కాకినాడ జిల్లా తాళ్లరేవు మండలం నుంచి వేలాదిగా ప్రజలు తరలివచ్చారు. **కాకినాడ** మత్స్యకారుల సమస్యలపై ఐక్యంగా పోరాటం చేయాలని ప్రపంచ మత్స్య కార దినోత్సవ సదస్సు పిలుపునిచ్చింది. ప్రపంచ మత్స్యకార దినోత్సవం సందర్భంగా స్థానిక సుందరయ్య భవన్ లో ఉప్పాడ సత్యనారాయణ అధ్యక్షతన ఏపీ మత్స్యకారుల మత్స్య కార్మిక సంఘం ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించారు. ఈ సమావేశంలో జాతీయ మత్స్యకారుల మత్స్య కార్మిక సంఘం వర్కింగ్ కమిటీ సభ్యురాలు సిహెచ్. రమణి, గౌరవ అధ్యక్షులు ఎం రాజశేఖర్, కాకినాడలోని అన్ని చేపల మార్కెట్లనుండి మత్స్యకార మహిళలు హాజరయ్యారు. సుందరయ్య భవన్, కొత్తపేట మార్కెట్, ఘాటీ మార్కెట్, పెద్ద మార్కెట్, జగన్నాధపురం చిన మార్కెట్, రమణయ్యపేట మార్కెట్, ఇంద్రపాలెం మార్కెట్స్ వద్ద సంఘం జెండాలు ఆవిష్కరణ జరిగింది. **కాకినాడ** స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాల ఫిషరీస్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో ప్రపంచ మత్స్య దినోత్సవం-2023 కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బిఇవిఎల్.నాయుడు తెలిపారు. ఆదిత్య డిగ్రీ కళాశాల ఫిషరీస్ విభాగం ఆధ్వర్యంలో ప్రపంచ మత్స్య దినోత్సవం జరిగి ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి మాట్లాడుతూ ఆదిత్య డిగ్రీ కళాశాలలో బీఎస్సీ ఫిషరీస్ కోర్సును ప్రారంభించి విజయవంతంగా నిర్వహిస్తున్నామని అన్నారు. ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాల సెక్రటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి గౌరవ అతిథిగా విచ్చేశారు. అకడమిక్ డైరెక్టర్ నాయుడు తదితర ప్రముఖులు ప్రసంగించారు. వివిధ పోటీలలో విజేతలకు ముఖ్య అతిధుల చేతుల మీదుగా ప్రశంసాపత్రాలను, జ్ఞాపికలను అందించారు. ఈ సందర్భంగా ఆక్వా రైతులైన సప్తగిరి హేచరీస్ పెదబాబు, కే నారాయణ రాజు, శివాజీ, టి శ్రీనివాస్ రెడ్డి, వి సుధీర్, పి వి సుబ్రహ్మణ్యం లను సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ సత్యనారాయణ, క్యాంపస్ ఇంచార్జ్ మూర్తి, ఫిషరీస్ విభాగాధిపతి డాక్టర్ కే నరసింహమూర్తి, అలీ, పి అనూష తదితర అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంఎల్ఎ పర్వత పూర్ణచంద్రప్రసాద్

వనసమారాధనలతో సత్సంబంధాలు

ప్రజాశక్తి-అన్నవరం

కార్తీకమాసంలో నిర్వహించే సామూహిక వన సమారాధనలతో మానవ సత్సంబంధాలకు దోహదపడుతుందని ప్రత్తిపాడు ఎంఎల్ఎ పర్వత పూర్ణచంద్ర ప్రసాద్ అన్నారు. మంగళవారం అన్నవరం శివారు మామిడి తోటలో స్థానిక ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో సామూహిక వన సమారాధన నిర్వహించారు దీనికి ముఖ్య అతిథులుగా ఎంఎల్ఎ పర్వత, లలిత బ్రాండ్ అధినేత మట్టే సత్యప్రసాద్, దేవస్థానం చైర్మన్ రాజా ఐవి.రోహిత్ సర్పంచ్ ఎస్ కుమార్ రాజా, మండల ఉపాధ్యక్షుడు ధారా వెంకటరమణ హాజరయ్యారు అనంతరం ఎంఎల్ఎ నిర్వాహలతో భోజనాలు చేశారు. ఈ సందర్భంగా వాసవి మరియు వనిత క్లబ్ సహకారంతో మహి ళలకు పిల్లలకు నిర్వహించిన ఆటలు పాటలు పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు

జాతీయస్థాయి పోటీలకు విద్యార్థుల ఎంపిక

ప్రజాశక్తి-యంత్రాంగం

జిల్లాకు చెందిన విద్యార్థులు వివిధ క్రీడా పోటీల్లో రాణించి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. **కరప** జాతీయ రగ్బీ పోటీలు పూణె లో వచ్చే నెల్లో జరుగుతాయని, ఈ క్రీడలకు గురజనాపల్లి హై స్కూల్లో టెన్త్ విద్యార్థినిలు పాల్గొంటున్నట్లు హెచ్ఎం ఎ.సాయి మోహన్ తెలిపారు. ఆయన మంగళవారం మాట్లాడుతూ కర్నూలు జిల్లా ఆదర్శ విద్యా మందిర్ లో జరిగిన రాష్ట్రస్థాయి పోటీలలో తూర్పుగోదావరి జిల్లా జట్టు ద్వితీయ స్థానంలో నిలిచిందన్నారు. ఉత్తమ ప్రతిభ కనబరిచి వై. జ్యోతి చంద్రిక, పి.సునంద తేజశ్రీ, ఆంధ్రప్రదేశ్ జట్టుకు ఎంపికైయా రన్నారు. ఈ జట్టులో పబ్బినీడి పాపారావు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి జ్యోతి చంద్రిక, సునంద తేజశ్రీ, కళ్యాణి, మహాలక్ష్మి, ఝాన్సీ, సాయి మౌనిక, తూర్పుగోదావరి జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహించారు. వీరందరినీ పలువురు అభినందించారు. **సామర్లకోటరూరల్** జాతీయస్థాయి అం డర్-14 బాలికల విభాగంలో కబడ్డీ పోటీలకు ఉండూరు గ్రామానికి చెందిన కెటిసి విద్యా సంస్థల విద్యార్థి బీరం లాస్య ఎంపికైంది. విద్యార్థి లాస్యను మండల విద్యా శాఖ అధికారులు వై. శివరామకృష్ణయ్య, పి పుల్లయ్య అభినందించారు. **కాకినాడ రూరల్** కబడ్డీలో కెటిసి విద్యార్థిని బీరం. లాస్య ప్రతిభను కనుపరిచి జాతీయ స్థాయికి ఎంపిక అయినట్లు స్కూల్ కరస్పాండెంట్, సెక్రటరీ సోడాదాసి సౌమ్య సుమలత తెలిపారు.

సాయం చేయడంలోనే సంతృప్తి

ప్రజాశక్తి-తాళ్లరేవు

సాయం అందిస్తున్నకుడుపూడి శ్రీనివాస్ దంపతులు

పుట్టిన రోజులు, వివాహ వార్షికోత్సవాలు ఆర్భాటంగా జరిపే కన్నా పలువురి పేదలకు సహాయం చేయడంలోనే సంతృప్తి ఉందని ముమ్మిడివరం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ కుడుపూడి శివన్నారాయణ అన్నారు. తన మనుమడు కుడుపూడి వైష్ణవ శివన్నారాయణ పుట్టినరోజుసందర్భంగా పలువురు పేదలకు సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఇటీవల దీపావళి వేడుకల్లో జార్జిపేట ఎమ్ఎల్‌కె నగర్ కు చెందిన పువ్వల చిన్నబాబు కుమారుడు బాణాసంచా పేలుస్తూ కుడి చేయి పోగొట్టుకోగా ఆ బాలునికి రూ. 15 వేలు నగదు అందజేశారు. అదేవిధంగా ఉప్పంగలలో కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న కాశి శ్రీను, గుండె వ్యాధితో ఇబ్బందులు పడుతున్న అంబటి అప్పారావుకు చెరో రూ.5 వేల నగదు అందజేశారు. కార్యక్రమంలో వైష్ణవ శివన్నారాయణ తల్లిదండ్రులు కుడుపూడి శ్రీనివాస్, లలిత ప్రశాంతి, స్థానిక నాయకులు దడాల వెంకటరమణ, సువర్ణ లత తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థిని మృతిపై విచారణకు డిమాండ్

ప్రజాశక్తి-కాకినాడ

స్థానిక ఆశ్రమ పాఠశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న దువ్వల మౌనిక మృతిపై సమగ్ర విచారణ చేయాలని భారత విద్యార్థి ఫెడరేషన్ కాకినాడ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పి.వరహాలు, జి.గంగా సూరిబాబులు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. దువ్వాళ మౌనిక మృతికి సంతాపం తెలియజేస్తూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ ఘటన పై సమగ్ర విచారణ జరపాలని బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ కాకినాడ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడం సమస్యకు పరిష్కారం కాదని, సమస్య వచినప్పుడు ధైర్యంగా ఎదురుక్కోవాలని పి.వరహాలు, ఎం.గంగా సూరిబాబులు విజ్ఞప్తి చేశారు.

రబీ సాగును వేగవంతం చేయాలి

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

రైతుల సదస్సులో మాట్లాడుతున్న ఎఒ సత్య

రైతులు దాళ్వా సాగును వేగవంతంగా చేపట్టాలని జాప్యం లేకుండా రైతులు చూసుకోవాలని సామర్లకోట మండల వ్యవసాయాధికారి ఇమ్మిడిశెట్టి సత్య పిలుపునిచ్చారు. మంగళవారం మండలంలోని వికెరాయపురం గ్రామంలో రైతులకు రబీ సాగుపై అవగాహన సదస్సును నిర్వహించారు. గోదావరి కాల్వలో నీటి లభ్యత తక్కువగా ఉన్న కారణంగా రైతులు మార్చి 31వ తేదీనాటికి పంటను పూర్తి చేసుకోవాలని, అందుకు అనుగుణంగా డిసెంబర్ 31వ తేదీలోగా వరి పంట వెదజల్లే పద్ధతిలోగాని, ఆకుమడులు గాని పూర్తి చేసుకోవాలని సూచించారు. తొలకరి వరి పంట కోతలు వీలైనంత త్వరగా రైతులు పూర్తి చేసుకోవాలని ఎఒ సత్య సూచించారు.కార్యక్రమంలో ఎఇఒ సతీష్, రైతులు పాల్గొన్నారు.

వైసిపి పాలనలో మత్స్యకారులకు అన్యాయం

ప్రజాశక్తి కాకినాడ

వైసిపి ప్రభుత్వ పాలనలో మత్స్యకారులకు అన్యాయం జరుగుతోందని కాకినాడ సిటీ నియోజకవర్గ టిడిపి మత్స్యకార నాయకులు పేర్కొన్నారు. ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా కాకినాడ సిటీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి మాజీ ఎంఎల్ఎ వనమాడి కొండబాబు ఆధ్వర్యంలో మంగళవారం మత్స్యశాఖ కార్యాలయం నందు నేడు వైసిపి ప్రభుత్వం పాలనలో మత్స్యకారులకు జరుగుతున్న అన్యాయంపై ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి నిరసన కార్యక్రమం చేపట్టారు. మత్స్యకార నాయకులు చింతా పేర్రాజు, మూగు రాజు మాట్లాడుతూ ప్రపంచ మత్స్యకార దినోత్సవాన్ని ప్రపంచమంతా ఘనంగా నిర్వహించుకుంటే ఆంధ్ర రాష్ట్రంలో మాత్రం వైసిపి ప్రభుత్వ పాలనలో మత్స్యకారులు ఆనందంగా జరుపుకోలేక పోతున్నారన్నారు. గత టిడిపి ప్రభుత్వ హయాంలో మత్స్యకారులకు అందజేసిన పట్టా భూములను కూడా కాకినాడ ఎంఎల్ఎ ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి తను అనుచరులకు కట్టబెట్టుకున్నారని విమర్శించారు. కార్యక్రమంలో తుమ్మల కొండలరావు, సంఘాని నాగేశ్వరరావు, అంగాని దుర్గారావు, పినపోతు రాము, రేకాడి లోవరాజు, ఓలేటి పాండురంగ, మల్లాడి చిన్న తదితరులు పాల్గొన్నారు.

ఎపెక్స్ పాఠశాల్లో దంత వైద్య శిబిరం

ప్రజాశక్తి-కాకినాడ

డెంటల్ క్యాంప్ నిర్వహిస్తున్న దృశ్యం

స్థానిక కాకినాడ జగన్నాధపురం ఎపెక్స్ పాఠశాల్లో మంగళవారం వండర్ కిడ్స్ చిల్డ్రన్ డెంటల్ సెంటర్ వారు డెంటల్ క్యాంపు నిర్వహించారు. విద్యార్థులకు దంత పరీక్షలు నిర్వహించి వారికి గల లోపాలను తెలియజేశారు. పిల్లలకు అవసరమైన వైద్య సదుపాయాలను వండర్ కిడ్స్ ఆసుపత్రి నందు తక్కువ ఖర్చుతో వైద్య సేవలు అందించడానికి పిల్లలకు వారి తల్లిదండ్రులకు తెలియజేశారు. తూర్పుగోదావరి జిల్లాలోని తొలిసారిగా ప్రత్యేక శ్రద్ధ తీసుకుని పిల్లలు ఆరోగ్యం కోసం సేవలు అందిస్తున్నామని ఈ సేవలో పిల్లలు సద్వినియోగం చేసుకోవాలని వండర్ కిడ్స్ డెంటల్ హాస్పిటల్ యాజమాన్యం తెలియజేశారు ఇది కాకినాడలో తొలి ప్రత్యేక పిల్లల దంత వైద్యశాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నక్క పావని చంద్ర వారి బందం పాల్గొని విద్యార్థులకు పరీక్షలు నిర్వహించారు. పాఠశాల డైరెక్టర్ ఎంఎ బేగ్ డాక్టర్లు కషిని ప్రశంసించారు పిల్లల్ని తల్లిదండ్రులకు పిల్లల యొక్క దంత పరిస్థితి అవగాహన చేసుకొనుటకు ఇటువంటి క్యాంపులు ఎన్నో నిర్వహించాలన్నారు.

'ఆడుదాం ఆంధ్రా'పై అవగాహన

ప్రజాశక్తి-పెద్దాపురం

ఆడుదాం ఆంధ్ర టోర్నమెంటు, వివిధ వత్తుల శిక్షణా తరగతుల పై యువతకు అవగాహన పెంచాలని వైసిపి స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ కంటే వీర రాఘవరావు అన్నారు. పెద్దాపురం మండలం వడ్లమూరు గ్రామ పంచాయతీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా ప్రసంగించారు. యువతీ యువకులలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించే క్ర్యంతో ఈ క్రీడా పోటీలు నిర్వహిస్తున్నారన్నారు. సదస్సులో పంచాయతీ కార్యదర్శి కళ, సచివాలయం వెల్ఫేర్ అసిస్టెంట్ అనీల్, డిజిటల్ అసిస్టెంట్ వెంకన్న బాబు,మహిళా పోలీసు వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

సెల్ ఫోన్లను యజమానులకు అందిస్తున్న ఎస్పి

236 సెల్ ఫోన్ల అప్పగింత

ప్రజాశక్తి - కాకినాడ

వివిధ కారణాలతో పోగొట్టుకున్న, చోరీలకు గురైన 236 సెల్‌ఫోన్లను రికవరీ చేసి యజమానులకు అందించారు. మొబైల్ ట్రాక్ ద్వారా రికవరీ చేశామని ఎస్‌పి ఎస్.సతీష్‌కుమార్ తెలిపారు. మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో వీటిని యజమానులకు అందించారు. సెల్ ఫోన్ పోయిన మరుక్షణమే 9490617852కి ఫోన్ ద్వారా లేదా (http://www.ceir.gov.in)లో తెలియజేయాలని సూచించారు. ఈ మొబైల్ ట్రాక్ సిస్టమ్‌ను ఈ ఏడాది ఫిబ్రవరిలో ప్రారంభించామని తెలిపారు. మొదటి విడతగా 90, రెండో విడత 249, మూడో విడత 231, నాలుగో విడత 275, ప్రస్తుతం 235తో కలిపి మొత్తం 1,080 సెల్ ఫోన్లను రికవరీ చేసి వాటిని యజమానులకు అందించామని తెలిపారు. ఈ సమావేశం జిల్లా అదనపు ఎస్‌పిలు పి.శ్రీనివాస్, ఎం.వెంకటేశ్వరరావు, ఐటీ కోర్ ఇన్‌స్పెక్టర్ పి.శ్రీనివాసరావు, కంట్రోల్ రూం ఇన్‌స్పెక్టర్, డిసిఆర్‌బి ఇన్‌స్పెక్టర్లు పి.ఈశ్వరుడు, పి రామచంద్రరావు, ఐటీ కోర్ ఎస్‌ఐ డి.రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అండర్-17 బాలికల జిల్లా క్రికెట్ టీం ఎంపిక

ప్రజాశక్తి - దేవరపల్లి

ఆంధ్రప్రదేశ్ స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా అండర్ 17 బాలికల క్రికెట్ జిల్లా టీం ఎంపిక జరిగింది. మండలంలోని పల్లంట్ల జడ్‌పి ఉన్నత పాఠశాలలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎంఎల్‌ఎ తలారి వెంకట్రావు, జడ్‌పిటిసి స్వర్ణలత, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సెక్రటరీ డి.రాజేంద్రప్రసాద్, ఎఎంసి ఛైర్మన్ జనార్ధన్, సర్పంచ్ వెంకటరమణ, ఎంపిటిసి సభ్యులు రాయుడు వెంకటరావు, హెచ్‌ఎం ఇ.వరలక్ష్మి పాల్గొన్నారు. ఎంపికైన క్రీడాకారులు గుంటూరు జిల్లా నరసరావుపేటలో జరిగే రాష్ట్ర స్థాయి టోర్నమెంట్‌లో పాల్గొంటారని వ్యాయమ ఉపాధ్యాయుడు ఓరుగంటి రామకృష్ణంరాజు తెలిపారు.

శ్రీనివాసమూర్తి ఎన్నికపై హర్షం

ప్రజాశక్తి - చాగల్లు

యుటిఎఫ్ జిల్లా కార్యదర్శిగా పిల్లి శ్రీనివాస్ మూర్తి ఎన్నిక కావడం పట్ల మండల యుటిఎఫ్ అధ్యక్షులు జె.రాజశేఖర్, ప్రధాన కార్యదర్శి పి.రవివర్మ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీనివాస్ మూర్తి 9 ఏళ్లపాటు మండల ప్రధాన కార్యదర్శిగా ఉపాధ్యాయ ఉద్యమంలో పనిచేశారని వారు కొనియాడారు.

బాబుకు మానవతా దృక్పథంతోనే బెయిల్ : జమ్మలమడక

ప్రజాశక్తి-కాకినాడ రూరల్

స్కిల్ స్కామ్ లో జైల్లో ఉన్న చంద్రబాబుకు మానవతా దక్పథంతో జాలిపడి అనారోగ్యానికి చికిత్స చేసుకునేందుకు హైకోర్టు బెయిల్ ఇచ్చిందని, కేసు ఇంకా కొట్టేయలేదని ఏపీ స్టేట్ సివిల్ సప్లైస్ కార్పొరేషన్ డైరెక్టర్, వైసిపి ఉమ్మడి గోదావరి జిల్లాల కోఆర్డినేటర్ జమ్మలమడక నాగమణి అభిప్రాయపడ్డారు. ఆమె మంగళవారం మాట్లాడుతూ గతంలో కండిషనల్ బెయిల్ ఇచ్చిన హైకోర్టు, ప్రస్తుతం సాధారణ బెయిలు ఇచ్చిందన్నారు. స్కిల్ స్కాం కు సంబంధించి శిక్ష పడితే, ఆ శిక్ష అనుభవించడానికి ఆరోగ్యంగా ఉండాలన్నారు. వివిధ కేసుల్లో చంద్రబాబు మళ్లీ జైలుకెళ్లే అవకాశం ఉందని ఆమె తెలిపారు.

ఐక్యతతో ముందుకు సాగాలి

ప్రజాశక్తి - కొవ్వూరు రూరల్

ఐక్యతతో ముందుకు సాగడం ద్వారానే సమాజం అభివృద్ధి సాధిస్తుందని హోంమంత్రి డాక్టర్ తానేటి వనిత అన్నారు. మంగళవారం కొవ్వూరులో పెరుమాళ్ల ఉమా గార్డెన్‌లో ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో వన సమారాధన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సమాజంలో ఆర్య వైశ్యులకు సేవా గుణం ఎక్కువని, అన్ని దానాలలో ముందుంటారని తెలిపారు. ఆర్యవైశ్యుల్లో పురుషుల కంటే స్త్రీలు చురుకుగా ఉంటారని, వారిని వెనకుండి నడిపిస్తున్న పురుషులకు అభినందనలు తెలిపారు. ఐక్యమత్యంగా ఉంటే సమాజంలో ఏదైనా సాధించవచ్చని తెలిపారు. కొవ్వూరు పట్టణంలో కన్యకాపరమేశ్వరి ఆలయ నిర్మాణం కొరకు అనువైన స్థలం కేటాయించడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కౌన్సిలర్లు, నాయకులు, ఆర్య వైశ్య సంఘం సభ్యులు పాల్గొన్నారు.

'బేటీ బచావో'పై అవగాహన

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఆవరణలోని స్త్రీ శక్తి భవనంలో మంగళవారం ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఒ జి.ఉష అధ్యక్షతన' బేటి బచావో-బేటి పఢావో అవగాహన సదస్సు నిర్వహించారు. రాయభూపాలపట్నం జెడ్‌పి హై స్కూల్లో హెచ్‌ఎం జి.మల్లేశ్వరరావు అధ్యక్షతన సదస్సు నిర్వహించారు. సిడిపిఒ ఉష, ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు టివి.రమణమ్మ, ఎన్.ఉమాదేవి లు ప్రసంగిస్తూ బాలికల రక్షణ వంటి అంశాలపై అవగాహన కల్పించారు. సదస్సులో ఉపాధ్యాయిని డి.అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల పట్ల జాగ్రత్తలు పాటించాలి

ప్రజాశక్తి-గండేపల్లి

జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదాలు పట్ల, రోడ్లు దాటేటప్పుడు ప్రతి ఒక్కరు జాగ్రత్తలు తీసుకోవాలని జగ్గంపేట సిఐ లక్ష్మణ్ రావు, గండేపల్లి ఎస్‌ఐ వై.గణేష్ అన్నారు. నీలాద్రిరావుపేట గ్రామంలోని భగీరథుని కమ్యూనిటీ హాల్ వద్ద నీలాద్రి రావు పేట గ్రామ యువకులతో వీరు సమావేశమై అయ్యారు. వారికి రోడ్డు ప్రమాదాలు పట్ల ఏ విధంగా జాగ్రత్త పడాలో అవగాహన కల్పించారు. వాహనాలు లైసెన్స్ లేని యువతకు త్వరితగతిన లైసెన్సులు వచ్చే విధంగా సహకరిస్తామన్నారు.

యానాం వార్తలు

బాధితులకు న్యాయం చేయాలి

ప్రజాశక్తి-యానాం

సంఘటన స్థలాన్ని పరిశీలిస్తున్న సత్తిబాబు తదితరులు

విశాఖహార్బర్ లో ఇటీవల సంభవించిన అగ్ని ప్రమాదంలో సుమారు 47 బోట్లు పూర్తిగా దగ్ధమైన విషయం తెలిసిందే. అయితే బాధితులకు ప్రభుత్వం నాయ్యం చేసేలా చర్యలు చేపట్టాలని యానాం కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బిసి సేన ప్రధాన కార్యదర్శి మల్లాడి సత్తిబాబు, కాకినాడకు చెందిన తెలుగు జనతా పార్టీ నాయకులు పెద్దించెట్టి వెంకటేశ్వర్ రావు డిమాండ్ చేశారు. బాధితులను పరామర్శించేందుకు యానాం నుండి బయలుదేరి విశాఖ వెళ్లి సంఘటన స్థలాన్ని పరిశీలించి బాదితులతో మాట్లాడారు.ప్రభుత్వం పూర్తిగా ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో మల్లాడి బీరాస్వామి, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ల నమోదు కేంద్రం పరిశీలన

ప్రజాశక్తి-యానాం

ఓటర్ల నమోదు కార్యక్రమంలో పాల్గొన్న ఎంఎల్‌ఎ

ఓటర్ల నమోదు,సవరణ ప్రక్రియ కేంద్రాన్ని స్థానిక ఎంఎల్‌ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ మంగళవారం పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ అర్హులంతా ఓటర్లుగా నమోదు చేసుకోవాలన్నారు. ఇంతకు ముందు నమోదు చేసుకున్న వారికి సవరణలు చేసుకోవడానికి ప్రభుత్వం కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.కార్యక్రమంలో ప్రాంతీయ పరిపాలనాధికారి అర్ మునిస్వామి, సాగర్, తిరుకొటి అర్జున్ రావు తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్నం భోజనం పరిశీలన

ప్రజాశక్తి - యానాం

ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనం నాణ్యతలేక పోవడంతో నిర్వాహకులపై స్థానిక ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం నేతాజీ సుభాష్ చంద్రబోస్ ప్రభుత్వ ఐటిఐ కళాశాలను ప్రాంతీయ పరిపాలనాధికారి మునిస్వామితో కలిసి పరిశీలించారు. ఎంఎల్‌ఎ అశోక్ మధ్యాహ్న భోజనాన్ని రుచి చూశారు. భోజనం రుచి లేదని, నాణ్యత లేదని మండిపడ్డారు. ఈ పథకానికి ప్రభుత్వం రూ.కోట్లు వెచ్చిస్తోందన్నారు. విద్యార్థులకు మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. నిర్వాహకులు తీరు మారకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు

ప్రజాశక్తి-గండేపల్లి

సూరంపాలెం ఆదిత్య విద్యా ప్రాంగణం లో గల ఇంజనీరింగ్ ఫార్మసీ పాలిటెక్నిక్ మరియు డిగ్రీ కళాశాలలకు చెందిన గ్రంథాలయాల్లో వారోత్సవాలు ముగిశాయి. విద్యార్థులకు నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలకు ఆయా కళాశాలల ప్రిన్సిపాల్స్ ప్రశంసా పత్రాలు, బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్స్ డా.ఎం.శ్రీనివాస రెడ్డి, డా.డోలా సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి - గోపాలపురం

పోటీ పరీక్షలకు సిద్ధపడే వారు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంఎల్‌ఎ తలారి వెంకట్రావు అన్నారు. స్థానిక ఫంక్షన్ హాల్లో లైబ్రేరియన్ వెజ్జు సత్యనారాయణ ఆధ్వర్యంలో గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌ఎ పాల్గొని వారోత్సవాల్లో నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞాన సంపద కేంద్రాలని అన్నారు. విద్యార్థులు, పోటీ పరీక్షలకు సిద్ధపడేవారు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకుని రాణించాలన్నారు. సొసైటీ అధ్యక్షులు కూసం రామ్మోహన్ రెడ్డి, జడ్‌పిటిసి కె.లలిత, సర్పంచ్ పైడి.శిరీష, ఎఎంసి ఛైర్మన్ గన్నమని జనార్ధన్, జి.శ్రీను, నాయకులు, పలు పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

50 శాతం ఫీజు రాయితీ ఇవ్వాలి కలెక్టర్‌కు ఎపిడబ్ల్యూజెఎఫ్ వినతి

ప్రజాశక్తి-కాకినాడ

జిల్లాలో ఉన్న జర్నలిస్టుల పిల్లలు అందరికీ ప్రైవేటు విద్యా సంస్థల్లో 50 శాతం ఫీజు రాయితీ ఇచ్చే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ (ఎపిడబ్ల్యూజెఎఫ్) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం కాకినాడ జిల్లా కలెక్టర్ కతికా శుక్లాకు వినతిపత్రం అందజేశారు. ఫెడరేషన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వీ. నవీన్ రాజ్, ముమ్మిడి లక్ష్మణ్ లు మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిలా ఉంటున్న జర్నలిస్టులు ఎటువంటి వేతనాలు లేకుండా పనిచేస్తున్నారన్నారు. వత్తి పట్ల అంకిత భావంతో పని చేస్తూ ఆర్థిక పరంగా అనేక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. పిల్లల ఫీజులు కూడా కట్టలేక అనేకమంది జర్నలిస్టులు సతమత మవుతున్నారని తెలిపారు. అటువంటి పేద జర్నలిస్టులను ప్రభుత్వం, అధికారులు ఆదుకోవాలని కోరారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో ప్రైవేటు విద్యాసంస్థల్లో చదువుతున్న జర్నలిస్టుల పిల్లలకు 50 శాతం ఫీజు రాయితీ ఇస్తున్నారన్నారు. వెంటనే ఈ జిల్లాలో కూడా ఫీజు రాయితీ ఇచ్చే విధంగా ప్రైవేట్ విద్య సంస్థలకు ఆదేశాలు జారీచేయాలని కోరారు. దీనిపై జిల్లా కలెక్టర్ కతికా శుక్లా సానుకూలంగా స్పందిస్తూ తక్షణమే ఆదేశాలు జారీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ ఉపాధ్యక్షుడు వీధి గోపినాథ్, మీడియా కార్యదర్శి పురె త్రినాధ్, సోషల్ మీడియా కార్యదర్శి దాసరి శ్రీనివాస్, నాయకులు జి.చిరంజీవి కుమార్, సుధీర్,మంగా కష్ణ, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఎంఎల్‌ఎకు పాత్రికేయుల వినతి

ప్రజాశక్తి-కరప

జర్నలిస్టులకు ఇళ్లస్థలాల కేటాయిస్తూ ప్రభుత్వం జారీచేసిన జీవోలో కొన్ని లోపాలు ఉన్నాయని వాటిని సవరించే విధంగా చర్యలు తీసుకుని పాత్రికేయులకు అండగా ఉండాలని ఎంఎల్‌ఎ కన్నబాబును పాత్రికేయులు కోరారు. మంగళవారం ఆయన కరప మండల పరిషత్ కార్యాలయానికి విచ్చేసిన సందర్భంగా మండల పాత్రికేయులు ఆయన్ని కలిసి ఈ జిఒ వల్ల 98 శాతం మందికి పైగా పాత్రికేయులకు ఎలాంటి లబ్ధి చేకూరడం లేదన్నారు. పాత్రికేయులకు అండగా ఉంటానని ఈ సందర్భంగా కన్నబాబు హామీ ఇచ్చారు. చోడిశెట్టి సత్యనారాయణ, సిహెచ్ సాంబశివరావు, జి శోభన్ బాబు, నక్క శ్రీనుబాబు, బి రాంప్రసాద్, ఎం.రామలింగేశ్వర రావు తదితరులు వినతి పత్రం అందించారు.

కొనుగోళ్లను వేగవంతం చేయాలి

ప్రజాశక్తి - ఆత్రేయపురం

రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని జాయింట్ కలెక్టర్ ఎస్.నూపూర్‌అజయ్ తహశీల్దార్ డివిఎన్.అనిల్‌కుమార్, వ్యవసాయ అధికారి పట్టాభిరామయ్యను ఆదేశించారు. మంగళవారం లొల్ల రైతు భరోసా కేంద్రంలో ఆన్‌లైన్ ద్వారా ధాన్యం కొనుగోలు ప్రక్రియను ఆమె పరిశీలించారు. రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా ఎప్పటికప్పుడు ధాన్యం కొనుగోలు సకాలంలో మిల్లర్లకు తరలించాలన్నారు. అనంతరం సత్తి రామకృష్ణారెడ్డి రైస్ మిల్లును సందర్శించారు. రైతులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆమె వెంట డిప్యూటీ తహశీల్దార్ మహ్మద్ ఇస్మాయిల్, కో-ఆపరేటివ్ సొసైటీ కార్యదర్శి సాధనాల రామకృష్ణ, విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ కె.సునీత తదితరులు పాల్గొన్నారు

జగన్ పాలనలో గుంతల ప్రదేశ్‌గా రాష్ట్రం

ప్రజాశక్తి-గండేపల్లి

జగన్ పాలనలో ఎపి గుంతలప్రదేశ్‌గా మారిందని రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ అన్నారు. టిడిపి, జనసేన పార్టీ ఆధ్వర్యంలో జ్యోతుల నెహ్రూ, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జనసేన సంయుక్త కార్యదర్శి సూరంపాలెం బాలు జనసేన, టిడిపి నాయకులకు తో కలిసి గండేపల్లి మండలం యల్లమిల్లి అడ్డరోడ్డు వద్ద నుంచి గండేపల్లి శివారు సింగరంపాలెం రోడ్డు వరకు 4కి.మీ పాదయాత్ర చేసిఅధ్వానంగా ఉన్న రోడ్ల పరిస్థితిపై నిరసన కార్యక్రమం చేపట్టారు. నెహ్రూ మాట్లాడుతూ రాష్ట్రంలో అధ్వానంగా ఉన్న రోడ్లపై టిడిపి జనసేన సంయుక్తంగా నిర్వహిస్తున్న గుంతల ఆంధ్రప్రదేశ్ కు దారి ఇది కార్యక్రమంలో భాగంగా మూడోరోజు గండేపల్లి మండలంలో నిర్వహించామని అన్నారు. పెద్దాపురం మండలం గండేపల్లి మండలం కోరుకొండ, గోకవరం మండలాలకు అతి ముఖ్యమైన లింకు రోడ్డుగా ఉన్న ఈ రోడ్డు అధ్వాన పరిస్థితిలో ఉందని దీనిని వెంటనే మరమ్మతులు చేసి ప్రజల ను ప్రమాదాల నుండి కాపాడాలని కోరుతూ ఈ కార్యక్రమం చేపట్టామని అన్నారు.

పారదర్శకంగా ఓటర్ల జాబితా

ప్రజాశక్తి-కాకినాడ

సమావేశం నిర్వహిస్తున్న కమిషనర్ నాగ నరసింహారావు

ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు పారదర్శకమైన, దోషరహిత ఓటర్ల జాబితాను రూపొందించడమే లక్ష్యమని కాకినాడ సిటీ నియోజకవర్గ ఇఆర్‌ఒ, కమిషనర్ సిహెచ్.నాగ నరసింహారావు స్పష్టం చేశారు. స్థానిక నగరపాలక సంస్థ కార్యాలయంలో మంగళవారం ఓటర్ల జాబితా సంక్షిప్త సవరణ- 2024 ప్రగతిపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఇఆర్‌ఒ నాగ నరసింహారావు మాట్లాడుతూ ఫారం 6,7,8 ద్వారా వచ్చిన ప్రతి ఒక్క దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలని సూచించారు. 2024 జనవరి ఒకటవ తేదీ నాటికి 18 సంవత్సరాలు నుండే యువత కూడా కొత్త ఓటు కోసం దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలన్నదే ఎన్నికల కమిషన్ నిర్ణయమన్నారు. ఇందుకోసం రాజకీయ పార్టీల ప్రతినిధులు కూడా తమ వంతు తోడ్పాటు అందించాలని ఇఆర్‌ఒ నాగ నరసింహారావు కోరారు. ఓటర్ల నమోదు, మార్పులు- చేర్పులు, తొలగింపునకు సంబంధించి ఇప్పటివరకు వచ్చిన దరఖాస్తులు, పరిష్కారంపై ఆయన రాజకీయ పార్టీల ప్రతినిధులకు వివరించారు. వచ్చే ఏడాది జనవరి 5న ఓటర్ల తుది జాబితా ప్రచురితమవుతుందన్నారు. సమావేశంలో ఎఇఆర్‌ఒలు కోన శ్రీనివాస్,మురళీకష్ణ, హరిదాస్, నాగశాస్త్రులు, జాన్ బాబు, వరహాల బాబు, రాజకీయ పార్టీల ప్రతినిధులు రావూరి వెంకటేశ్వరరావు, ఎంజి.కె.షోర్, ఓమ్మి బాలాజీ, గదుల సాయిబాబా, అప్పారావు, పలివెల వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

పెద్దాపురం ఎలక్షన్ కమిషన్ నియమ నిబంధనలపై రాజకీయ పార్టీల ప్రతినిధులు అవగాహన పెంచుకోవాలని ఆర్‌డిఒ జె.సీతారామారావు అన్నారు. మంగళవారం స్థానిక ఆర్‌డిఒ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఓటర్ జాబితా సవరణ ప్రక్రియపై నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ఆదేశాలను ప్రతి ఒక్కరు తూచా తప్పక పాటించాలన్నారు. సమస్యాత్మక, అతి సమస్యాత్మక పోలింగ్ బూత్ లపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. సమావేశంలో డిఎస్‌పి లతా కుమారి, తహశీల్దార్ జితేంద్ర, మున్సిపల్ కమిషనర్ జై.సురేంద్ర, మున్సిపల్ మేనేజర్ జ్యోతి రాణి, డిఎల్‌పిఒ బాలామణి, వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు పోటీతత్వాన్ని అలవర్చుకోవాలి

ప్రజాశక్తి-కాకినాడ

విద్యార్థులు పోటీ తత్వాన్ని అలవర్చుకోవాలని రోటరీ క్లబ్ కాకినాడ అధ్యక్షులుగోపి కాశీ విశ్వనాథ్ అన్నారు. స్థానిక గాంధీనగర్ శాఖా గ్రంథాలయం మంగళవారం విబివిఆర్.చారిటబుల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జాతీయ బాలల దినోత్సవ బహుమతి ప్రదానోత్సవం నిర్వహించారు. బాల దినోత్సవం సందర్భంగా ఈనెల 15న ఎంఎస్ఎన్ చారిటీస్ ఎయిడెడ్ ఉన్నత పాఠశాల నందు కాకినాడ అర్బన్, రూరల్ స్థాయిలో చిత్రలేఖనం, వ్యాసరచన, క్విజ్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో 43 పాఠశాలల నుంచి 282 మంది విద్యార్థులు పాల్గొన్నారు. వారిలో 72 మంది విజేతలను ఎంపిక చేసి మంగళవారం బహుమతులు అందజేశారు. శాఖా గ్రంథాలయం పరిపాలకులు ఎం.శ్రీనివాసరావు మాట్లాడుతూ పిల్లలు పుస్తక పఠనాన్ని అలవర్చుకోవాలన్నారు. రోటరీ క్లబ్ కాకినాడ కార్యదర్శి అరిగెల బాబి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చక్కటి క్రమశిక్షణతో ఉత్తమ పౌరుడుగా ఎదగాలన్నారు. బాల వేదిక కన్వీనర్ నోరి బలరామకష్ణ పర్యావరణ పరిరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ జిల్లా సమన్వయకర్త కేసరి శ్రీనివాసరావు మాట్లాడుతూ విబివిఆర్ చారిటబుల్ ఫౌండేషన్ అధ్యక్షులు కే.సత్యనారాయణ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించామన్నారు. చిత్రలేఖనం నందు విశేష ప్రతిభను కనపరిసిన ఎఎంజి పాఠశాల విద్యార్థి పి.ధనరాజు, 10వ తరగతి కు రోటరి క్లబ్ కాకినాడ వారు రూ.2 వేల నగదును బహూకరించి సత్కరించారు. కార్యక్రమంలో రిటైర్డ్ హెచ్‌ఎం ఎఎస్.నాయుడు, డ్రాయింగ్ ఉపాధ్యాయులు జి.సూరిబాబు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

25న ఉచిత కంటి వైద్య శిబిరం

ప్రజాశక్తి-యానాం

యానాం బెజవాడ గార్డెన్‌లో ఎంఎల్‌ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ కార్యాలయం వద్ద ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు లయన్ పులవర్తి శ్రీను, దంగుడుబియ్యం వివి.సత్యనారాయణ, సతీష్ చంద్ర మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. 25న ఉదయం 9 గంటలు నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకూ శిబిరం జరుగుతుందన్నారు.

టిడిపితో ఒరిగిందేమీ లేదు

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

రాష్ట్రంలో 14 సంవత్సరాలు పరిపాలన చేసిన టిడిపి ప్రభుత్వంలో రాష్ట్ర ప్రజలకు ఒరిగిందేమీ లేదని రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్, పెద్దాపురం నియోజకవర్గ వైసిపి ఇన్‌చార్జి దవులూరి దొరబాబు విమర్శించారు.మంగళవారం సామర్లకోట మండలం చంద్రంపాలెం సచివాయం పరిధిలో 'ఆంధ్రకు జగన్ ఎందుకు కావాలి కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హౌసింగ్ ఛైర్మన్ దొరబాబు విచ్చేసి మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపిపి బొబ్బరాడ సత్తిబాబు, మండల వైసిపి అధ్యక్షుడు తాటికొండ అచ్చిరాజు, మండల నాయకుడు ఎలిశెట్టి నరేష్, సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.

గంగపుత్రులకు భరోసా కరువు

ప్రజాశక్తి - కాకినాడ

రాష్ట్రంలో గంగపుత్రులకు ప్రభుత్వం నుంచి భరోసా కరువైందని ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ విమర్శించారు. కాకినాడలో మత్స్య కార్మికులు చేపల వేటకు వెళ్లిన 5గురులో బోటు గల్లంతులో ఇద్దరు మృతి చెందిన సంఘటనలో బాధిత కుటుంబాలను ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మత్స్యకారులకు చేపలు వేటే వారి జీవన ఉపాధని, అలాంటి వారికి నేడు భరోసా కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రపంచ మత్స్య దినోత్సవం రోజునే ఇద్దరు మత్స్యకారులు చనిపోవడం చాలా బాధాకరమన్నారు. చనిపోయిన కుటుంబాలను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని, మత్స్య కార్మికులకు భరోసా కల్పించాలని, ప్రభుత్వం తరపున చనిపోయిన కుటుంబాలకు రూ.10 లక్షలను నష్టపరిహారంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దుమ్ములపేట పెద్దలు, సూర్యారావుపేట పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

జనసేన కార్యకర్తకు ఇన్సూరెన్స్ చెక్కు అందజేత

ప్రజాశక్తి - దేవరపల్లి

మండలంలోని కృష్ణంపాలెం గ్రామ జనసేన పార్టీ క్రియాశీలక సభ్యుడు కడిమి శ్రీరామ్‌కి వచ్చిన ఇన్సూరెన్స్‌గా వచ్చిన రూ.34 వేల చెక్కును జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కరాటం సాయి అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాయుడు దుర్గా ప్రసాద్, పార్టీ నాయకులు అత్యుత సత్యనారాయణ, యంత్రపాటి రాజు, దొడ్డిగర్ల సువర్ణ రాజు, తదితరులు పాల్గొన్నారు.

ముంగండ సచివాలయం-2 లో డిజిటల్ బోర్డు ఆవిష్కరిస్తున్న సర్పంచ్ చంద్రకళ

అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలి

ప్రజాశక్తి - పి.గన్నవరం

నాలుగున్నర ఏళ్లలో వైసిపి ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని జెసిఎస్ మండల కన్వీనర్ దొమ్మేటి దుర్గారావు పిలుపుచ్చారు. ముంగండ-2 సచివాలయంలో ఎపికి జగనే ఎందుకు కావాలి? అనే కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. అభివృద్ధి, సంక్షేమాన్ని తెలియపరిచే డిజిటల్ బోర్డును సర్పంచ్ పితాని చంద్రకళ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎంఎల్‌ఎ కన్నబాబు

ప్రతి ఎకరాకు సాగునీరందించాలి

ప్రజాశక్తి -కరప

రబీలో ప్రతి ఎకరాకు సాగునీరు అందించేందుకు ఇరిగేషన్, డ్రైనేజీ , అగ్రికల్చర్, రెవెన్యూ సంబంధిత శాఖ అధికారులు, రైతులు, ప్రజా ప్రతినిధులతో పక్కా ప్రణాళికలతో వ్యవహరించాలని అధికారులకు రూరల్ ఎంఎల్‌ఎ కురసాల కన్నబాబు సూచించారు. మంగళవారం కరప మండల సర్వసభ్య సమావేశం చంద్రన్న సమావేశ భవనంలో ఎంపిడిఒ కె.అప్పారావు ఆధ్వర్యంలో ఎంపిపి పెంకే శ్రీలక్ష్మి అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి ముఖ్యఅతిథిగా కాకినాడ రూరల్ ఎంఎల్‌ఎ కురసాల కన్నబాబు, జెడ్‌పిటిసి సభ్యుడు వై.సుబ్బారావు పాల్గొన్నారు. ఎంపిపి మాట్లాడుతూ మండలంలో జరిగిన ప్రగతిని వివరించారు అనంతరం వివిధ శాఖల సమీక్ష నిర్వహించారు. ఎంఎల్‌ఎ కురసాల కన్నబాబు అధికారులతో మాట్లాడుతూ కరప మండలం ఆయుకట్టుకు చివర ప్రాంతం కావటం వల్ల సాగునీరుకు సమస్యలు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని సరఫరాకు ఎటువంటి అవాంతరాలు ఏర్పడకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా వెదజల్లే ప్రక్రియ ప్రతి రైతు అనుసరించేలాగా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. మండలంలోని అభివద్ధి పనులకు గడప గడపకూ కార్యక్రమంలో రూ.32 కోట్లు రాష్ట్ర ముఖ్యమంత్రితో మాట్లాడి ప్రభుత్వం నుండి నిధులు తీసువచ్చేనన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ పి.శ్రీనివాసరావు, ఎడిఎ కె. బాబురావు, ఇరిగేషన్ అధికారిని శ్రీకాంతి, సూపరింటెండెంట్ కె.భీమశంకర్ కార్యదర్శులు తదితర శాఖ అధికారులు పాల్గొన్నారు.

రాబోయేది టిడిపి, జనసేన ప్రభుత్వమే

ప్రజాశక్తి - గోకవరం

రాబోయే ఎన్నికల్లో టిడిపి-జనసేన పార్టీల కూటమి ప్రభుత్వమే ఏర్పడుతుందని మాజీ ఎంఎల్‌ఎ జ్యోతుల నెహ్రూ అన్నారు. మండల కేంద్రమైన గోకవరం మోడల్ ఇందిరమ్మ కాలనీకి చెందిన వైసిపికి చెందిన వంద మంది కార్యకర్తలు ఆ పార్టీని వీడి టిడిపిలో మంగళవారం చేరారు. ఈ సందర్భంగా వారికి జ్యోతుల నెహ్రూ టిడిపి కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో టిడిపి, జనసేన పార్టీల కూటమి ఐక్యంగా పోటీ చేస్తాయని, ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తాయన్నారు. వ్యవస్థలను నిర్వీర్యం చేస్తూ పాలన సాగిస్తున్న వైసిపి ప్రభుత్వంపై తిరుగుబాటు ప్రారంభం అయ్యిందని, ఇందుకు ప్రత్యక్ష ఉదాహరణే గోకవరంలో వైసిపికి చెందిన కార్యకర్తలు టిడిపిలో చేరడమని అన్నారు. పార్టీలో చేరిన కార్యకర్తలంతా టిడిపి, జనసేన పార్టీలు బలపర్చిన అభ్యర్థిని గెలిపించేందుకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించాలి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పించాలని కేంద్ర ఉన్నత విద్య డిప్యూటీ సెక్రటరీ ప్రియాంక్ చతుర్వేది తెలిపారు. స్థానిక కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత అధ్యక్షతన వికసిత్ భారత్ సంకల్ప యాత్ర ముందస్తు ప్రణాళికపై సమీక్షా సమావేశం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా ప్రియాంక్ చతుర్వేది మాట్లాడుతూ జిల్లాలోని మారుమూల ప్రాంతాల చిట్ట చివరి లబ్ధిదారుని వరకు కేంద్ర ప్రభుత్వ పథకాల లబ్ధి చేకూరేల ప్రతి ఒక్క అధికారి, ఉద్యోగి కృషి చేయాలని కోరారు. తొలుత జిల్లాలోని వివిధ శాఖల్లో అమలవుతున్న కేంద్ర ప్రభుత్వ పథకాల శాఖల వారీగా లబ్ధిదారుల వివరాలు, లబ్ధిదారుల నుంచి వచ్చిన అర్జీల వివరాలను అడిగి తెలుసుకున్నారు. సంచార ప్రచార వాహనాన్ని కలెక్టర్‌తో కలిసి పరిశీలించారు. ఈ యాత్ర కార్యక్రమంలో లబ్దిదారులు, మహిళలు, విద్యార్థులు భాగస్వామ్యం చాలా కీలకమన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలపై పట్టణ, గ్రామాలలో ప్రచారం నిర్వహించాలన్నారు. ప్రజలను సమీకరించడం, చైతన్య పరిచేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జనదన్, పారిశ్రామిక, ఉజ్వల్, హౌసింగ్, స్వమిత్వ సర్వేపై ఆరా తీశారు. పారిశుధ్య సౌకర్యాలు, అవసరమైన ఆర్థిక సేవలు, ఎల్‌పిజి కనెక్షన్‌లకు ప్రాప్యత, పేదలకు గృహాలు, ఆహార భద్రత, సరైన పోషకాహారం, ఆరోగ్యం, స్వచ్ఛమైన తాగునీరు, నాణ్యమైన విద్య మొదలైన ప్రాథమిక సౌకర్యాలు, తదితరాలను అందించడమే ప్రధాన లక్ష్యంగా ప్రభుత్వ సేవలు ఉండాలని స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విక్షిత్ భారత్ సంకల్ప్ యాత్ర కేంద్ర ప్రభుత్వ పథకాలపై పట్టణ, గ్రామాల్లో విస్తృతమైన ప్రచారం నిర్వహించడానికి ఇప్పటికే సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీచేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో డిపిఒ, జిల్లా నోడల్ అధికారి జెవి సత్యనారాయణ, అదనపు ఎస్‌పి ఎం.రజనీ, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్లు పి.సువర్ణ, ఎమ్.భాను ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

ప్రకటన

నా క్లయింటు కాకినాడ జిల్లా, ఏలేశ్వరం మండలం, ఏలేశ్వరం కాపురస్తులు గొల్లపల్లి బాబూరావు గారి కుమారుడు వీర వెంకట సత్యన్నారాయణ నాకు యిచ్చిన సంజాయిషీపై యావన్మందికి ఇందు మూలంగా తెలియజేయునది.

నా క్లయింటు ది. 19-11-2023వ తేదీ ఏలేశ్వరం నుండి పెద్దనాపల్లి వెళ్తుండగా మోటార్ సైకిల్ కవర్‌లో పెట్టిన స్టేట్ బ్యాంకు చెక్‌బుక్, ఒరిజినల్ ఎకౌంట్ బుక్, ఆధార్ కార్డు జిరాక్సు, పాన్‌కార్డు జిరాక్సులు కలిపి వున్న కవరు యర్రవరానికి ఏలేశ్వరానికి మధ్య పడిపోయినట్లు తెలిపి వున్నారు. దీనిపై నా క్లయింటు పోలీసులకు రిపోర్టు కూడా ఏలేశ్వరంలో యిచ్చివున్నారు. దీనిపై ఈ ప్రకటన ద్వారా నా క్లయింటు యావన్మందికి తెలియజేయునది ఏమనగా, పడిపోయిన చెక్‌బుక్ ఎవరికైనా దొరికినచో తెచ్చి ఈ క్రింది అడ్రసుకు ఇవ్వగలరని, ఆ చెక్‌బుక్ ఎవరైనా ఏమైనా వాడినా నా క్లయింటును బైండు చేయజాలవని ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది.

బుగత వెంకట శివన్నారాయణ
అడ్వకేట్, ప్రత్తిపాడు
సెల్: 98490 64436

నోటీసు

మహారాజశ్రీ పిఠాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.P. No. 12/2022

Between:
గాది వెంకటగిరి ...పిటీషనర్
మరియు
గాది వెంకట రమణ మరియు ఇతరులు ...రెస్పాండెంట్స్

టు :
25వ రెస్పాండెంట్ : ఆకుల వెంకట నారాయణమూర్తి, S/o. చిన్నబ్బాయి, హిందూ, భళభద్రపురం, అనపర్తి, తూ॥గో॥ జిల్లా, అనపర్తి JCJ కోర్టు పరిధి

పై నెంబరు గల పిటీషన్‌లో గాది వెంకటగిరి గారు మీ మీద దాఖలు చేసుకున్న ఇన్‌సాల్వేన్సీ పిటీషన్‌లో మీరు 25వ రెస్పాండెంట్ అయి ఉన్నారు. మీకు శ్రీ కోర్టువారు ఎన్నిపర్యాయములు నోటీసులు పంపించినప్పటికీ మీరు ఉద్దేశ్యపూర్వకంగా తీసుకోకుండా కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టువారి ఆదేశం ప్రకారం మీకు తెలియజేయునది ఏమనగా పై నెంబరు గల పిటీషన్ **ది. 24-11-2023న** వాయిదా అయి ఉన్నది. కావున ఆరోజున **ఉదయం గం. 10-30 ని॥లకు** పై కోర్టువారి ఎదుట మీరు స్వయంగా గానీ లేదా మీ వకీలు గారి ద్వారా గానీ హాజరు అయ్యి పై పిటీషన్‌లో మీ ఆక్షేపణలు తెలియజేయవలెను. లేని యెడల పై పిటీషన్ మీకు పరోక్షమున తీర్మానించబడునని తెలియజేయడమైనది.
॥ఇది శ్రీ కోర్టువారి ఆర్డరు ప్రకారం జారీచేయబడిన నోటీసు॥

పి.వి.ఎస్.ఆర్. మూర్తి, అడ్వకేట్
పిఠాపురం, డో.నెం. 4-2-133, కుచివారి వీధి,
ది.21-11-2023 పిఠాపురం. సెల్: 9848006149

మహారాజశ్రీ 4వ అడిషినల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు :: రాజమహేంద్రవరం
O.S.No. 345/2023

Between:
Ashok Kumar Bansali ...**Plaintiff**
AND
Boyina Srinivasa Rao, S/o. Rambabu, Hindu, aged 40 years, M/s. Lakshmi Srinivasa Milk Dairy, S.No. 278/1, Patha Namavaram Village, Rajamahendravaram. ...**Defendant**

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/ నోటీసులు పంపినా మీరు వాటిని ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది. 04-12-2023 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై దావాలో మీ ఆక్షేపణలను తెలుపుకొన వలెను. లేనియెడల సదరు దావాను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

జి.ఎస్.ఎస్.మురళి మోహన్
రాజమండ్రి, **జి.వి.రామలక్ష్మి**
21-11-23. అడ్వకేట్, రాజమండ్రి

మహారాజశ్రీ 4వ అడిషినల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు :: రాజమహేంద్రవరం
O.S.No. 1088/2022

Between:
Vankayala Veerabhadra Rao ...**Plaintiff**
AND
1) Arepu Karuna Priya, W/o. Late Rajendra Prasad, Hindu, Aged 50 Years, House Wife, D.No. 8-23-9, Putchalavari Street, Vulithota Vari Veedhi, Rajamahendravaram.
2) Arepu Sunil Datta, S/o. Late Rajendra Prasad, Hindu, Aged 25 Years, D.No. 8-23-9, Putchalavari Street, Vulithota Vari Veedhi, Rajamahendravaram.
3) Arepu Phani Datta, S/o. Late Rajendra Prasad, Hindu, Aged 23 Years, D.No. 8-23-9, Putchalavari Street, Vulithota Vari Veedhi, Rajamahendravaram. ...**Defendants**

పై నెంబరు దావాలో 1,2,3 ప్రతివాదులు అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు /నోటీసులు పంపినా మీరు వాటిని ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పు వేయుచున్నారు. కావున **ది.04-12-2023 సం॥రం తేదీ ఉదయం గం॥10:30 ని॥లకు** మీరు స్వయంగా గాని లేదా ప్లీడరు ద్వారా గాని హాజరు అయ్యి సదరు పై పిటీషనులో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేని ఎడల సదరు పిటీషను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.
(శ్రీకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

జి.ఎస్.ఎస్.మురళి మోహన్
రాజమండ్రి, **జి.వి.రామలక్ష్మి**
21-11-23. అడ్వకేట్, రాజమండ్రి

మహారాజశ్రీ 4వ అడిషినల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు :: రాజమహేంద్రవరం
O.S.No. 819/2021

Between:
Nallamilli Nageswara Rao ...**Plaintiff**
AND
1) Arepu Karuna Priya, W/o. Late Rajendra Prasad, Hindu, Aged 50 Years, House Wife, D.No. 8-23-9, Putchalavari Street, Vulithota Vari Veedhi, Rajamahendravaram.
2) Arepu Sunil Datta, S/o. Late Rajendra Prasad, Hindu, Aged 25 Years, D.No. 8-23-9, Putchalavari Street, Vulithota Vari Veedhi, Rajamahendravaram.
3) Arepu Phani Datta, S/o. Late Rajendra Prasad, Hindu, Aged 23 Years, D.No. 8-23-9, Putchalavari Street, Vulithota Vari Veedhi, Rajamahendravaram. ...**Defendants**

పై నెంబరు దావాలో 1,2,3 ప్రతివాదులు అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు /నోటీసులు పంపినా మీరు వాటిని ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పు వేయుచున్నారు. కావున **ది.20-12-2023 సం॥రం తేదీ ఉదయం గం॥10:30 ని॥లకు** మీరు స్వయంగా గాని లేదా ప్లీడరు ద్వారా గాని హాజరు అయ్యి సదరు పై పిటీషనులో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేని ఎడల సదరు పిటీషను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.
(శ్రీకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

జి.ఎస్.ఎస్.మురళి మోహన్
రాజమండ్రి, **జి.వి.రామలక్ష్మి**
21-11-23. అడ్వకేట్, రాజమండ్రి